www.vishalabharati.com
epaper:vishalabharati.com
మంగళవారం, హైదరాబాద్
31 అక్టోబర్ 2023

# విశాల భారతి
GREATER HYDERABAD
తెలుగు దినపత్రిక



## తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు అండగా ఉందాం

2



## గ్యాస్ సిలిండర్ పేలి వ్యక్తికి గాయాలు

దీప్తి శ్రీ నగర్ లో ప్రమాదం చోటు చేసుకున్నది. ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లో ఉన్న గ్యాస్ సిలిండర్ ఒక్కసారిగా పేలడంతో పేలుడు తీవ్రతకు పక్కనే టీ కొట్టు నడుపుతున్న ప్రసాద్ (45) అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు.

2



కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా

## గువ్వ రవి ముదిరాజ్

పార్టీ పెద్దలు ఇచ్చిన మాటను గౌరవించి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు వ్యక్తిగత జీవితాన్ని పక్కనపెట్టి రాత్రనకా పగలనకా పార్టీ కోసం చేసిన సేవలను గుర్తించకుండ అవమానపరిచే విధంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అనుసరిస్తుందని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గువ్వ రవి ముదిరాజ్ అన్నారు.

2



## ఎమ్మెల్యే 'జిఎంఆర్'కు సబ్బండ వర్గాల మద్దతు

- క్షత్రియ రాజపుత్, పెరిక సంఘం, పాస్టర్ల సంక్షేమ సంఘం, వడ్డెర సంఘాల ఏకగ్రీవ తీర్మానాలు
- సకల జనుల సంక్షేమమే బిఆర్ఎస్ లక్ష్యం
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

4



# భూ కబ్జాదారులకు కాంగ్రెస్ టికెట్లు

- బీఆర్ఎస్ అంటే అభివృద్ధి కాంగ్రెస్ అంటే కరువు
- కాంగ్రెస్ బిజెపి పార్టీలకు గ్రామాల్లో సైతం క్యాడర్ లేదు
- ఎన్నికల్లో రాష్ట్రం మొత్తం గులాబీ మాయం
- ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- మంత్రి మల్లారెడ్డి



**మేడ్చల్,విశాలభారతి:** గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని నిమ్మల గార్డెన్స్ లో మేడ్చల్ మండల 17 గ్రామ పంచాయతీల 34 బిఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మేడ్చల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చామకూర మల్లారెడ్డి హాజరై బూత్ కమిటీ సభ్యులకు దిశా నిర్దేశం చేశారు. పార్టీ గెలుపుకు ప్రతి ఒక కార్యకర్త గడపగడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ బిఆర్ఎస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ భారీ మెజారిటీతో గెలవబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే నియోజకవర్గంలో తన సొంత నిధులతో సిసి రోడ్లు కుల సంఘ భవనాల నిర్మాణాలు, డ్రైనేజీ పనులు, ఆలయాల అభివృద్ధి పనులను పూర్తి చేశామని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడితే మహిళలకు మహిళ బీమా, దళితులకు దళిత బీమా, ఆసరా పింఛన్లు 2000 నుండి 5000 రూపాయల వరకు పెంచుతామని అన్నారు. టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే టికెట్లు అమ్ముకుంటున్నాడని అన్నారు. తన దగ్గరనే చాలాసార్లు బ్లాక్ మెయిల్ లకు పాలుపడ్డాడని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే కరువు అని సంవత్సరాల పాటు రాష్ట్రాన్ని పరిపాలించిన ఏ యొక్క అభివృద్ధి పనులు చేపట్టలేదని బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే అనేక సంక్షేమ పథకాలు చేపట్టి కుల వృత్తుల నుండి ఐటీ హబ్ల అన్ని విధాల ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం బీఆర్ఎస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ అధ్యక్షులు నా రెడ్డి నందా రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, జడ్పిటిసి శైలజ విజయ్ నంద రెడ్డి, ఎంపీపీ రజిత రాజమల్లారెడ్డి, పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, మాజీ జడ్పీటీసీ శైలజ హరినాథ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, వివిధ గ్రామాల సర్పంచులు వార్డ్ సభ్యులు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, గ్రామ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆచార్య ముదిగొండ రచనల ఆవిష్కరణ

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** ఆచార్య ముదిగొండ వీరభద్రయ్య తన జీవితంలో ఆచరించినట్లే తన రచనల్లో కూడా రాస్తారని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వెలిచాల కొండల రావు వ్యాఖ్యానించారు. ఆచార్య ముదిగొండ వీరభద్రయ్యసుదీర్ఘ కాలం పాటు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా, శాఖాధ్యక్షులుగా పనిచేసి, తర్వాత శ్రీ సత్య సాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ (ఎస్.ఎస్.ఎస్.ఐ.హెచ్.ఎల్)లో గౌరవ ఆచార్యులుగా పని చేశారు. ఆయన రచించిన పుస్తకాలు

..మిగతా | 2 | లో

## గీతంలో రక్తదాన శిబిరం

### 180 యూనిట్ల రక్తాన్ని దానం చేసిన విద్యార్థులు

**పటాన్‌చెరువిశాలభారతి:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లోని చరైవేతి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో సోమవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, తలసేమియా టాస్క్ ఫోర్స్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ల సహకారంతో అత్యంత విజయవంతంగా నిర్వహించి ఈ శిబిరంలో రక్తదానం యొక్క ప్రాముఖ్యత గురించి

..మిగతా | 2 | లో





## తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు అండగా ఉందాం

- కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇద్దాం
- కేశంపేట జడ్పీటిసి తాండ్ర విశాలరెడ్డి.



**షాద్ నగర్,విశాలభారతి:** తెలంగాణ కోసం ఉద్యమం చేసిన బిఆర్ఎస్ పార్టీకి రెండుసార్లు అవకాశం ఇచ్చివారి పాలన చూసాం.తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు ఈసారి అండగా ఉండి కాంగ్రెస్ పార్టీకి ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడాలని కేశంపేట జడ్పీటిసి తాండ్ర విశాలశ్రవణ్ రెడ్డి అన్నారు.సోమవారం కేశంపేట మండలపరిధిలోని నిర్దవెల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ రెడ్డి, సురేష్ రెడ్డి, తాండ్ర శ్రవణ్ రెడ్డి, బద్దు మల్లయ్య,మల్లేష్ యాదవ్,ముత్యాలు,రామకృష్ణ,రాజేందర్, శ్రీశైలం, బాలకిషన్, యాదయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా గువ్వ రవి ముదిరాజ్



మేడ్చల్ విశాలభారతి: పార్టీ పెద్దలు ఇచ్చిన మాటను గౌరవించి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు వ్యక్తిగత జీవితాన్ని పక్కనపెట్టి రాత్రనకా పగలనకా పార్టీ కోసం చేసిన సేవలను గుర్తించకుండ అవమానపరిచే విధంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అనుసరిస్తుందని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గువ్వ రవి ముదిరాజ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ విధి విధానాలు పక్కన పెట్టి కష్టపడ్డ వారిని అగౌరపరిచే విధంగా కష్టపడ్డ కార్యకర్తను పొమ్మనలేక పొగ పెడుతుదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేడ్చల్ జిల్లాలో చాలామంది ఎమ్మెల్యే టికెట్ కొరకు అప్లికేషన్ ద్వారా అప్లై చేసుకోవడం జరిగింది. అప్లికేషన్లు ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ పార్టీ ఒక్కొక్కరి దగ్గర రూ.50 వేలు తీసుకొని మరి అప్లికేషన్ తీసుకున్నరని తెలిపారు. ఈ అప్లికేషన్ ఉంటేనే కాంగ్రెస్ పార్టీ బీఫామ్ ఇస్తామని చెప్పి ఆ మాటలను తుంగలో తొక్కి అప్లికేషన్లను పట్టించుకోకుండా అప్లికేషన్ లేని వారికి సైతం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులను డిక్లేర్ చేశారన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోవడం ఇదేనా కాంగ్రెస్ పార్టీ విధి విధానాలు అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీపై ఉన్న గౌరవంతో అప్లికేషన్ పెట్టుకున్న నాకే అన్యాయం జరిగిందన్నారు.మేడ్చల్ నియోజకవర్గంలో అత్యధికంగా ఓటు బ్యాంకు ఉన్న ముదిరాజు కులంలో నుండి నేను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే బీఫామ్ తీసుకున్నట్టు తెలిపారు. ఆ అప్లికేషన్ పట్టించుకోకుండా అప్లికేషన్ పెట్టిన వారి గురించి కూడా ఒక్కసారి కూడా సంప్రదించకుండ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చేసిన సర్వేలను పక్కనపెట్టి కాంగ్రెస్ పార్టీ నిర్ణయాలను మట్టిలో కలిపి ఇష్టానుసారంగా ఎమ్మెల్యే అభ్యర్థులను డిక్లేర్ చేసిన విషయంపై ఖండించారు. కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గంలో ఎక్కువ శాతం ఓటు బ్యాంకు ఉన్న ముదిరాజ్ కులానికి ఎమ్మెల్యే బీఫామ్ ఇవ్వాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఇవ్వకుంటే పార్టీ తరపున కాంగ్రెస్ పార్టీ నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తానని కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి తెలిపారు.

## గ్యాస్ సిలిండర్ పేలి వ్యక్తికి గాయాలు



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** దీప్తి శ్రీ నగర్ లో ప్రమాదం చోటు చేసుకున్నది. ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లో ఉన్న గ్యాస్ సిలిండర్ ఒక్కసారిగా పేలడంతో పేలుడు తీవ్రతకు పక్కనే టీ కొట్టు నడుపుతున్న ప్రసాద్ (45) అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు . స్థానికుల కథనం ప్రకారం..సోమవారం తెల్లారుజామున పారిశుధ్య సిబ్బంది చెత్తను తగులబెడుతున్న క్రమంలో పక్కనే ఉన్న రేకుల షెడ్డులో ఉన్న గ్యాస్ సిలిండర్ కు మంటలు వ్యాపించి ఒక్కసారిగా పేలింది. దీంతో పేలుడు తీవ్రతకు షెడ్డు రేకులు వచ్చి ప్రసాద్ కు తగలడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. అదృష్టశాత్తూ ఆ సమయంలో వేరే ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. కాగా గత కొంత కాలంగా ఆ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ మూసీ ఉన్నట్లు సమాచారం.

# ఆచార్య ముదిగొండ రచనల ఆవిష్కరణ



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** ఆచార్య ముదిగొండ వీరభద్రయ్య తన జీవితంలో ఆచరించినట్లే తన రచనల్లో కూడా రాస్తారని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వెలిచాల కొండలరావు వ్యాఖ్యానించారు. ఆచార్య ముదిగొండ వీరభద్రయ్యసుదీర్ఘ కాలం పాటు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా, శాఖాధ్యక్షులుగా పనిచేసి, తర్వాత శ్రీ సత్య సాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ (ఎస్.ఎస్.ఎస్.ఐ.హెచ్.ఎల్)లో గౌరవ ఆచార్యులుగా పనిచేశారు. ఆయన రచించిన పుస్తకాలు 'కెమోమిల్లా' (కథానికల సంపుటి), మానససరోవరంలో స్వర్ణహంస (దీర్ఘ కవిత) ఆవిష్కరణోత్సవం సోమవారం ఖైరతాబాద్ లో క్షేత్ర హోటల్ లో జరిగింది.పుస్తకాలను ఆవిష్కరించి వెలిచాల కొండలరావు మాట్లాడారు.ఈ సభకు అధ్యక్షత వహించిన మాజీ ఐఎఎస్ అధికారి కె.సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ తనకు ఆచార్య ముదిగొండ వీరభద్ర గారికి నా అనుబంధాన్ని వివరిస్తూ ఆయన నిరంతర అధ్యయనశీలి అనీ, ఆయన రచనలు సాహిత్యానికి నూతన చైతన్యాన్ని తీసుకొస్తాయని, జాతిని జాగృతం చేస్తాయని పేర్కొన్నారు. సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న హెచ్ సియు తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆచార్య ముదిగొండ వారు నిలువెత్తు ప్రేమకు ప్రతిరూపంగా వ్యాఖ్యానించారు.కవిత్వం రాయడానికి దాన్ని ఆస్వాదించడానికి అత్యంత ముఖ్యమైనది మనుషుల పట్ల ప్రేమ అని దాన్ని సిద్ధాంతీకరిస్తూ 'మానస సరోవరంలో స్వర్ణ హంస' కావ్యాన్ని రాశారని ఆచార్య దార్ల పేర్కొన్నారు. కవిత్వం మానవునికి తన జీవన పరమార్థాన్ని తెలియజేసేలా ఉండాలనీ, అప్పుడే నిజమైన కవిత్వమనీ వెలువడుతుందనీ వీరభద్రయ్యగారు తన కావ్యంలో వివరించారని ఆచార్య దార్ల సోదాహరణంగా పేర్కొన్నారు. ఆచార్య ముదిగొండ వీరభద్రయ్యని సనాతన సంప్రదాయవాదిగా చాలామంది భావిస్తారని కానీ ఆయనలో గల ఆధునిక భావాలు తెలియాలంటే ఆయన కథానికలు చదివి తీరాలని దార్ల చెప్పారు. ఇంతమంది పెద్దవాళ్ళమధ్య తనను ఈ సభకు ముఖ్యఅతిథిగా పెట్టడం గురువుగారికి శిష్యుడిపట్ల ఉండే అనురాగానికి పతాకస్థాయిగా భావిస్తున్నాని తన కృతజ్ఞతలు తెలిపారు. తాను ఎం.ఏ నుండి రచనలు ప్రారంభించానని, ఆ రచనలు వ్యావహారిక భాషలో ఉంటే ఆనాటికి ఆ భాష అందరికీ ఆశ్చర్యాన్ని కలిగించిందని ఆచార్య ముదిగొండ వీరభద్రయ్య తన సాహితీ నేపథ్యాన్ని వివరించారు. తాను 64 పుస్తకాలు రాశారని అందులో తనకు అత్యంత ఇష్టమైన కావ్యం 'మానస సరోవరంలో స్వర్ణ హంస'అని పేర్కొన్నారు. 1968 లో రాసిన ఆ కథలలో ఆనాటి భావాలే నేటికీ ఉన్నాయని, సంస్కరణకు ఒప్పుకోని మతం సామాజిక విధ్వంసాలకు, యుద్ధాలకు కారణమవుతాయని నేడు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న పరిస్థితులే నిరూపిస్తున్నాయని వివరించారు. తనకెంతో ఇష్టమైన ఈ రచనలను తనకు అత్యంత ఇష్టమైన గొప్ప సాహితీవేత్తలైన ఆచార్య కె యాదగిరి, దోమలపల్లి అమరేందర్ రావులకు అంకితమిస్తున్నానని వెల్లడించారు. పుస్తకాల అంకితోత్సవం, ఆవిష్కరణ ఎంతో నిరాడంబరంగా జరిగాయి. తన శిష్యులు, తన మిత్రుల మధ్య ముదిగొండ వారి పుస్తకాలను ఆవిష్కరించుకోవడం అందరికీ ఆనందాన్ని కలిగించిన ఆత్మీయ సమ్మేళనంగా సభలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆచార్య ముదిగొండ వీరభద్రయ్యని శిష్యులు, మిత్రులు, సాహితీవేత్తలు ఘనంగా సత్కరించుకున్నారు. ఈ సమావేశంలో ఆచార్య పిల్లలమర్రి రాములు, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ ఆచార్య వారిజారాణి, ప్రసిద్ధ సాహితీవేత్తలు, అధ్యాపకులు డా. వాణీకుమారి, డా.ధూర్జటి లక్ష్మి, డా. జె భారతి డా. చెన్నమనేని పద్మజ, డా.కృష్ణారావు, డా. పాండయ్య తదితరులు పాల్గొన్నారు.





# గీతంలో రక్తదాన శిబిరం

**180 యూనిట్ల రక్తాన్ని దానం చేసిన విద్యార్థులు**

**పటాన్‌చెరువిశాలభారతి:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లోని చరైవేతి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో సోమవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, తలసేమియా టాస్క్ ఫోర్స్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ల సహకారంతో అత్యంత విజయవంతంగా నిర్వహించి ఈ శిబిరంలో రక్తదానం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడమే గాక అది జీవితాలను రక్షించడంలో చూపే ప్రభావాన్ని తెలియజేశారు. రక్తం దానం చేయడం వల్ల పెద్ద మార్పు వస్తుంది, ఇతరులకు జీవితాన్ని బహుమతిగా ఇవ్వండి అనే ఇతివృత్తంలో నిర్వహించిన ఈ రక్తదాన శిబిరానికి విద్యార్థులు, సిబ్బంది నుంచి విశేష స్పందన లభించింది. సమాజానికి వారు చేస్తున్న సేవ, దాని ప్రాముఖ్యతల గురించి వారికి అవగాహన కల్పించారు. గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ మాట్లాడుతూ, రక్తదాన శిబిరం నిర్వహణలో చరైవేతి విద్యార్థులు చేస్తున్న కృషి, వారి చొరవలను అభినందించారు. స్వచ్ఛంద దాతలను ఇలాంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించడమే గాక, క్రమం తప్పకుండా రక్తదానం చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. రక్తదానం వల్ల దాత, గ్రహీత ఇద్దరికీ కలిగే ప్రయోజనాలను సంగారెడ్డి జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ పి.వనజారెడ్డి తెలియజేశారు. హెచ్ డీఎఫ్సీ బ్యాంక్ మేనేజర్ (సీఎంఎస్) ఎం.పాండురంగ విటల్, డాక్టర్ కేవీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కె.శైలేష్ బాబు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని, ఈ కార్యక్రమానికి తమ సుద్దతును తెలియజేశారు. రెడ్ క్రాస్ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం, ఈ శిబిరంలో సుమారు 180 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్టు చెప్పారు. రక్తదానం అనేది మరొక వ్యక్తికి ఇవ్వగల అత్యంత విలువైన జీవిత బహుమతిగా వారు అభివర్ణించారు. తాము సేకరించిన రక్తాన్ని ఎర్ర కణాలు, ప్లేట్లెట్లు, ప్లాస్మాగా వేరుచేసి నిర్దిష్ట పరిస్థితులలో అయా రోగులకు చికిత్స చేయడానికి వ్యక్తిగతంగా ఉపయోగించవచ్చని, పలువురి జీవితాలను కాపాడవచ్చన్నారు. ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం గర్వంగా ఉందని, సహకరించిన విద్యార్థులు, సిబ్బంది, ఇతర సంస్థలకు చరివైతి విభాగం ధన్యవాదాలు తెలియజేసింది. మానవతా కారణాలను ప్రోత్సహించడానికి, సమాజంలో మార్పు: తీసుకురావడంలో భాగంగా, విద్యార్థులను ప్రేరేపించడానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు.

**ఖాదీ మహోత్సవ్...**

గీతంలోని జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ఖాదీ మహోత్సవ్, ఖాదీ, గ్రామీణ పరిశ్రమల, మండలి, ఎంఎస్ఎంఈ సహకారంతో ఘనంగా నిర్వహించారు. యువతను భారీ పోకల్ ఫర్ లోకల్ పట్ల చైతన్యవంతం చేయడం, మన ఆర్థిక వ్యవస్థ, జీవావరణ శాస్త్రం, మహిళా సాధికారతకు నీటివల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించడం, ఖాదీ వస్తువులను కొనుగోలు చేసేలా యువతను ప్రోత్సహించడం లక్ష్యంగా నిర్వహించారు. డీవీవీఎస్ఆర్ వర్మ, రెసిడెంట్ డైరెక్టర్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ సీవీ నాగేంద్రకుమార్, జియో సిరిల్, అసిస్టెంట్ డైరెక్టర్, స్టూడెంట్ లైఫ్, కేవీఐసీ, కేవీఐబి సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

- కాంగ్రెస్ గూటికి చేరిన చందనగర్ డివిజన్ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు దొంతి కార్తిక్ గౌడ్
- కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్.



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్,లింగంపల్లి ముఖ్య నాయకులు దొంతి సత్యనారాయణ గౌడ్, రామచందర్ రెడ్డి,సాయి రెడ్డి,దీపక్ గౌడ్,నరేందర్ గౌడ్,శ్రీనివాస్ చారి,ఆనంద్ గౌడ్,సతీష్,మహేష్,శ్రీపాల్ గౌడ్,మహిళ నాయకులు సుధ రాణి,రాధ యూత్ సభ్యులు, యువ నాయకులతో కలిసి సోమవారం శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని అన్నారు. ఈ మేరకు నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు ప్రతి గడపకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.



# ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి సంపూర్ణ మద్దతు

**బండ్లగూడ ఎస్సీ కాలనీవాసుల ఏకగ్రీవ తీర్మానం**

**పటాన్ చెరు (రామచంద్రాపురం),విశాలభారతి** బీఆర్ఎస్ పార్టీ పటాన్ చెరు అభ్యర్థి, స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజయానికి సంపూర్ణ మద్దతు అందిస్తామని పటాన్ చెరు డివిజన్ బండ్లగూడ ఎస్సీ కాలనీ వాసులు ఏకగ్రీవంగా మద్దతు ప్రకటించారు. ఈ మేరకు సోమవారం కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ ల సమక్షంలో తమ నిర్ణయాన్ని ప్రకటించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ మాట్లాడుతూ.. గతంలో బండ్లగూడ గ్రామపంచాయతీగా ఉన్న సమయంలో సుమారు 50 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దామని గుర్తుచేశారు. పటాన్చెరు డివిజన్లో తెలిపిన అనంతరం జిహెచ్ఎంసి నిధులతో ప్రతి కాలనీలో మౌలిక వసతులు కల్పించామని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తామని తెలిపారు.

**బిఆర్ఎస్ పార్టీలో చేరికలు..**

డప్పు రమేష్, శివకుమార్, గణేష్, గూడెం రాజు, ఓం దేవ్, సురేష్, బాలరాజు, ఉప్పరి సురేష్, కృష్ణ, వీరేశం, అనిల్, అశోక్, జంగులు, తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ బండ్లగూడ అధ్యక్షుడు గోపాల్, శేఖర్, డప్పు మల్లేష్, జీతయ్య, లక్ష్మణ్, సురేష్, కృష్ణ, ఆస్మా, యాదమ్మ, చంద్రమ్మ, ఊర్మిళ, పద్మ, సరిత, మేరీ, రజిని, లక్ష్మి, రాణి, సంగీత, కుమార్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో పడి మహిళ మృతి



**మేడ్చల్,విశాలభారతి:** మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని పెద్ద చెరువులో పడి గుర్తుతెలియని మహిళ మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్స్పెక్టర్ నర్సింహారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ పెద్ద చెరువులో పడి గుర్తుతెలియని మహిళ మృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని మహిళా మృతు దేహాని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించామని తెలిపారు.





# కాంగ్రెస్ రాక కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు

- బిఆర్ఎస్ పాలనను అంతమొందించినప్పుడే ప్రజా సంక్షేమం
- మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్.



**బోడుప్పల్,విశాలభారతి:** అవినీతి బిఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సంక్షేమాన్ని అందించేందుకై కాంగ్రెస్ పార్టీ రూపొందించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రభుత్వ ఏర్పడిన మొదటి రోజే తొలి సంతకంతో అమలు పరుస్తామని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రూపొందించిన ఆరు గ్యారెంటీల పథకాలను ప్రజలకు వివరించేందుకు కాంగ్రెస్ పార్టీ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన గడపగడపకు కాంగ్రెస్ పాదయాత్ర సోమవారం బోడుప్పల్ లోని సాయిరాంనగర్ కాలనీ, న్యూ మారుతీ నగర్ కాలనీ మరియు బృందావన్ కాలనీ లో కొనసాగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో ప్రజలు పట్టం కట్టిపెట్టడం ఖాయమని అందుకు నాయకులు, కార్యకర్తలు అవిశ్రాంతంగా పోరాడుతూ అవినీతి బిఆర్ఎస్ పాలనను ప్రజలకు వివరించాలన్నారు. బిఆర్ఎస్ పాలనను అంతమొందించినప్పుడే ప్రజా సంక్షేమం తిరిగి ప్రారంభమవుతుందన్నారు, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ నాయకులు,కంటెస్టెంట్ కార్పొరేటర్లు,యూత్ కాంగ్రెస్, s.c సెల్ బీసీ సెల్,మహిళా, మైనారిటీ సెల్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు, ప్రధాన కార్యదర్శిలు,సీనియర్ నాయకులు,కంటెస్టెంట్ కార్పొరేటర్లు,యూత్ కాంగ్రెస్, s.c సెల్ బీసీ సెల్,మహిళా మైనారిటీ సెల్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అంటే నమ్మకం ..కాంగ్రెస్ అంటే మోసం





- బిఆర్ఎస్ హయాంలో ప్రతి ఇంటికి సంక్షేమం.
- షాద్ నగర్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి అంజయ్యయాదవ్.

**షాద్ నగర్,విశాలభారతి:** బిఆర్ఎస్ పార్టీ అంటే తెలంగాణ ప్రజలకు నమ్మకం అని,60ఏళ్ళు పాలించి ప్రజలను గోసపెట్టిన కాంగ్రెస్ అంటేనే మోసమని, వారి మోసపూరిత మాటలను నమ్మొద్దని,బిఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలోని ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దని, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వై.అంజయ్య యాదవ్ అన్నారు.సోమవారం షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని హాజిపల్లి, కిషన్ నగర్, మొండోనిరాయి తండా, చౌలపల్లి, చించోడు,దేవునిపల్లి, అయ్యవారిపల్లి,ఉప్పరిగడ్డ గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో అంజయ్య యాదవ్ మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్షఅని,ప్రతిక్షణం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని అన్నారు. 60ఏళ్లలో కాంగ్రెసోళ్ళు ఏమి వెలగబెట్టారని ,అభివృద్ధి చేసేవారిని అడ్డుకోవడం తప్ప ఏపని కాంగ్రెస్ చేయబోదని వారి మాటలు నమ్మి మోసపోవద్దని ఆయన హెచ్చరించారు.కొత్తగా ఏర్పడ్డ తెలంగాణను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్న కేసీఆర్ నాయకత్వంను బలపర్చి కారు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని అంజయ్య యాదవ్ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమాలలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధికి మద్దతుగానే బిఆర్ఎస్ లో చేరికలు



**షాద్ నగర్, విశాలభారతి:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమం కు మద్దతుగానే ఇతర పార్టీల నాయకులు బిఆర్ఎస్ లో చేరుతున్నారని షాద్నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తనయుడు, బిఆర్ఎస్ యువనాయకుడు వై.మురళీ యాదవ్ అన్నారు. సోమవారం కేశంపేట మండలపరిధిలోని కాకునూర్ గ్రామం వివిధ పార్టీలకు చెందిన దాదాపు 35మంది కొత్తపేట సింగిల్ విండో చైర్మన్ జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో వై. మురళీ యాదవ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆయన సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మురళీయాదవ్ మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కు దక్కుతుందని ఆయన అన్నారు. ప్రజల కష్టాలు తెలిసినవాడు మన ముఖ్యమంత్రిగా ఉండడం మన అదృష్టమని అన్నారు. మూడోసారి బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు జంగారెడ్డి, టేకుల కోటీశ్వర్, సీమల శ్రీనివాస్,రాఘవేందర్, వలికే శ్రీను, రాములు తదితరులు పాల్గొన్నారు.




# అందరి నోటా ఎమ్మెల్యే అంజన్నకే ఆశీస్సులు

- రాజేష్ పటేల్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం
- ప్రచారంలో దూసుకుపోతున్న గులాబీ శ్రేణులు

**కొందుర్గు,విశాలభారతి:** కొందుర్గు మండలకేంద్రంలో సోమవారం గౌరవ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కు మద్దతుగా వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచారంలో భాగంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు,సాధించిన విజయాలు అభివృద్ధి పనులు ప్రజలకు వివరిస్తూ సాగిన ప్రచారంలో ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ చేసిన అభివృద్ధిసంక్షేమ పథకాలను గుర్తిస్తూ అడుగడుగునా అంజన్నకే మా ఆశీస్సులు అంటూ ప్రజలందరూ జై తెలంగాణ..జై కెసిఆర్.. జై అంజన్న అనే నినాదాలతో కళాకారుల డప్పుల మోతలతో మండల కేంద్రం మార్మోగిపోయింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీదర్ రెడ్డి, జెడ్పీటీసీ తనయుడు రామ కృష్ణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు జగదీశ్వర్ గౌడ్, సున్నాల శ్రీనివాస్,గోపాల్,ఆనంద్,రామగల్లసుందర్,యాదగిరి,చినరాజుగౌడ్,సచిన్,సంజీవ్,చందు, ప్రభాకర్,ప్రేమ్ కుమార్,నవీన్,మైనారిటీ నాయకులు, వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీనాయకులు, మహిళాకార్యకర్తలు పాల్గొన్నారు.



# పోలీస్ తనిఖీల్లో రూ .99 లక్షల నగదు పట్టివేత

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** చందానగర్ పోలిస్ స్టేషన్ పరిధిలో రూ .99 లక్షల నగదు సీజ్ చేశారు. సోమవారం చందానగర్,యస్ఓటీ మాదాపూర్ పోలీసులు చందానగర్ మెయిన్ రోడ్ ఎదురుగా జాకీ షోరూం వద్ద తనిఖీలు నిర్వహించగా సరైన పత్రాలు లేకుండా అక్రమంగా తీసుకువెళుతున్న వ్యక్తిని వైదల నాగరాజు వద్దరూ.99 లక్షలు పట్టుకున్నారు. పట్టుకున్న నగదును ఐటీ శాఖ అధికారులకు అప్పగించారు.




# ఎమ్మెల్యే 'జిఎంఆర్'కు సబ్బండ వర్గాల మద్దతు




- క్షత్రియ రాజపుత్, పెరిక సంఘం, పాస్టర్ల సంక్షేమ సంఘం, వడ్డెర సంఘాల ఏకగ్రీవ తీర్మానాలు
- సకల జనుల సంక్షేమమే బిఆర్ఎస్ లక్ష్యం
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరువిశాలభారతి :** బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి సబ్బండ వర్గాల ఏకగ్రీవ మద్దతుల పరంపర కొనసాగుతూనే ఉంది. పటాన్ చెరు పట్టణంలో ఏర్పాటు చేసిన క్షత్రియ రాజ్ పుత్ సమాజ్, పెరిక సంఘం, చర్చి పాస్టర్ల సంక్షేమ సంఘం, వడ్డెర సంక్షేమ సంఘం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలకు ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయా సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యేకు ఏకగ్రీవ మద్దతు ప్రకటించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యే జిఎంఆర్ విజయానికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ..కులం మతం ప్రాంతం తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వరరావు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి, అంజిబాబు, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వివిధ సంఘాల ప్రతినిధులు రాజన్ సింగ్, సత్తిబాబు, లింగయ్య, ప్రశాంత్, కుల సంఘాల ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ లో చేరిన పట్లోళ్ల భాస్కర్ రెడ్డి..**

తెలంగాణ వ్యతిరేకి కాంగ్రెస్ పార్టీని ప్రజలు చీదరించుకుంటున్నారని, రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఉనికి కోసం పోరాటం చేయాల్సిన పరిస్థితులు కాంగ్రెస్ పార్టీకి ఏర్పడ్డాయని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విమర్శించారు. ఆదివారం సాయంత్రం మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్ అధ్యక్షులు పట్లోళ్ళ భాస్కర్ రెడ్డి తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# సౌర భౌతికశాస్త్రంలో పరిశోధన కోసం ఇటలీకి వెళ్లి వచ్చిన డాక్టర్ మహేందర్ అరూరి

**సికింద్రాబాద్,విశాలభారతి:** సౌర భౌతికశాస్త్రంలో ఉమ్మడి పరిశోధన కోసం ఇటలీకి వెళ్లే అవకాశాన్ని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఖగోళ శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ మహేందర్ అరూరి దక్కించుకున్నాడు. డాక్టర్ అరూరి మహేందర్ ఉస్మానియా యూనివర్సిటీ అస్ట్రానమీ విభాగంలో అధ్యాపకుడిగా పని చేస్తున్నారు. అయిన సోలార్ ఫిజిక్స్ లో పలు సంస్థలకు ఆయన అనేక పరిశోధన పత్రాలు సమర్పించారు. ఈ నేపథ్యంలోనే తాజాగా కోస్పార్ కెపాసిటీ బిల్డింగ్ ఫెలోషిప్ ప్రోగ్రాంకు ఆయనఎంపికయ్యారు.ఇటీవలే ఇటలీ రాజధాని రోమ్ లోని ఇన్స్టిట్యూట్ ఫర్ స్పేస్ ఆస్ట్రోఫిజిక్స్ అండ్ ప్లానెటాలజీలో ఉమ్మడి పరిశోధనలు డా.రాఫెల్లా డి'అమిసిస్ (ఇన్స్టిట్యూట్ ఫర్ స్పేస్ ఆస్ట్రోఫిజిక్స్ అండ్ ప్లానెటాలజీ, రోమ్, ఇటలీ), డా. డెనిస్ పెరోన్ (ఇటాలియన్ స్పేస్ ఏజెన్సీ) మరియు టెస్ఫే యామెనే టెస్ఫు (ఇథియోపియా స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్స్టిట్యూట్) తో సౌర తుపాను మరియూ దాని ప్రభావం భూమి వాతావరణంలో ఎలా వుంటాయి అనే అంశంపై ఉమ్మడి పరిశోధనలు ప్రారంభించారు. ఈ పరిశోధన ఫలితాలను వచ్చే నెలలో ప్రఖ్యాత అంతర్జాతీయ జర్నల్ కు పంపిస్తామని చెప్పారు. వీరితో పాటు ప్రఖ్యాతి అంతరిక్ష శాస్త్రవేత్త డా.రాబర్ట్ బ్రూనో తో కూడా ఉమ్మడి పరిశోధనలకు అంగీకారం లభించింది. అందులో భాగంగా ఆయన 3 వారాల పాటు ఇటలీలోనే ఉన్నారు. రీసెర్చ్ కోసం అక్కడి ప్రభుత్వం ఆయనకు 2600 యూరోల ఉపకార వేతనం అందించనుంది. ఇక ఆయన ప్రయాణ ఖర్చులను ఇస్రో భరించనున్నట్లు డాక్టర్ మహేందర్ తెలిపారు. ఇవాళ ఆయన పరిశోధనలు ముగించుకుని ఇండియా కి బయలుదేరి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎక్కడో మారుమూల గ్రామంలో పుట్టిన తనకు ఇటలీలో పరిశోధన చేసే అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు. తనకు ఈ అవకాశం రావడానికి సహకరించిన యూనివర్సిటీ యాజమాన్యానికి, కోస్పర్ కెపాసిటీ బిల్డింగ్ ఫెలోషిప్ ప్రోగ్రామ్ అందించిన ప్రొఫెసర్ మరియానో మెండెజ్, ఉమ్మడి పరిశోధనకు అంగీకరించిన డాక్టర్ రాఫెల్లా డి'అమిసిస్ మరియు విమాన ఛార్జీలు కల్పించిన ఇస్రో కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.




# 'రేషన్‌లో నకిలీని అరికట్టాలి'

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ప్రజలకు అందజేస్తున్న రేషన్‌లో నకిలీ రాజ్యమేలుతోందని సీపీఎం నాయకులు గుండె శివకుమార్ ఆరోపించారు. రేషన్ బియ్యంలో ప్లాస్టిక్ కలిసి వస్తోందని ఆరోపిస్తూ అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్‌కు సీపీఎం నేతలు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గుండె శివకుమార్ మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వం ఇస్తున్న రేషన్ బియ్యంలో ప్లాస్టిక్ బియ్యం కలిసి వస్తున్నాయని, ఇందుకు సంబంధించిన ఆధారాలను తహసీల్దార్‌కు అందజేసినట్లు చెప్పారు. నకిలీ రేషన్ బియ్యంతో పేదలు, చిన్నారులు, గర్భిణిలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ వైపు ప్రభుత్వం సన్నబియ్యం ఇస్తామని ఊదరగొడుతూ, మరోవైపు ఇలా నకిలీవి సరఫరా చేయడం దారుణమని మండిపడ్డారు. సివిల్ సప్లయిస్ అధికారులు వెంటనే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బూర్గుల ప్రభాకర్, సురేష్, శివలింగం తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీలోకి బిల్డర్ అమీర్..

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పద్మారావు గౌడ్.**

హైదరాబాద్,విశాల భారతి : రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీల కోసం తీసుకుంటున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిల్డర్ అమీర్ నేతృతంలో మైనార్టీ యువత పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అమీర్ తో పాటు మైనార్టీ యువతకు డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తీగుళ్ల పద్మారావు గౌడ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పద్మారావు గౌడ్ మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఇంట్లో వ్యక్తిగా ఉన్నానని తెలిపారు. ప్రజా సమస్యలే నా సమస్యలుగా భావించి ప్రజాసేవ చేశానని, జరగబోయే ఎన్నికల్లో మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. అనంతరం బిల్డర్ అమీర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో కమిటీ హాల్స్, కళ్యాణ మండపాలు, ఆస్పత్రులు, బ్రిడ్జిల నిర్మాణంతో పాటు అనేక అభివృద్ధి పనులు పద్మారావు గౌడ్ చేశారని తెలిపారు. మైనార్టీలకు పెద్దపీట వేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమేన్నారు. అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి మైనార్టీలకు అండగా నిలిచారని కొనియాడారు. నిరుపేద మైనార్టీలకు షాదీ ముబారక్ పేరుతో కుటుంబాలను ఆదుకున్నారని తెలిపారు. అందుకే పద్మారావు గౌడ్ నాయకత్వం పట్ల ఆకర్షితులై మైనార్టీ యువతతో పెద్ద ఎత్తున పార్టీల చేరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రామేశ్వర్ గౌడ్, త్రినేత్ర గౌడ్, జావిద్, గణేష్, శ్రీనివాస్ గౌడ్ మైనార్టీ యువత భారీగా పాల్గొన్నారు.





# కూకట్పల్లి నియోజకవర్గం లో మారుతున్న రాజకీయాలు

- **గులాబీ పార్టీ లోకి పలువురి చేరికలు**
- **పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి ,విశాలభారతి:** కూకట్పల్లి నియోజకవర్గంలో కారులో షికారు చేసేందుకు పలువురు నేతలు ఉత్సహంగా ఉన్నారు. ఇతర పార్టీలకు చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్ గూటికి చేరారు.బాలనగర్ డివిజన్ దిల్ కుష్ నగర్ యూత్ అసోసియేషన్ సభ్యులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. ఎమ్మెల్యే నాయకత్వంలో ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని సమస్యలను పరిష్కారం చేశారన తెలిపారు.. అందుకని అఖండ మెజారిటీతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గా గెలిపించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు..

**నాలుగవ రోజు ముద్దం పాదయాత్ర**

ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ అస్మత్ పెట్ లో నాల్గవ రోజు స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ పాదయాత్ర చేపట్టారు.హరిజన బస్తి నుండి పాదయాత్ర ప్రారంభించిన కూకట్పల్లి నియోజకవర్గం అభ్యర్థి ఎమ్మెల్యే శ్ మాధవరం కృష్ణారావు ను మూడోసారి గెలిపించాలని ప్రజలను కోరారు ...

తెలంగాణ ప్రభుత్వము చేసిన అనేక కార్యక్రమాలు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ సీనియర్ నాయకులు నరేందర్ గౌడ్ మాక్కళ నర్సింగ్ రావు కర్రే లావణ్య గడ్డం నర్సింగ్ రావు ఇర్ఫాన్ భాయ్, హరినాథ్ లలిత బుర్రి యాదగిరి జాంగిర్ భాయ్ సీనియర్ మహిళా నాయకురాలు నాయకులు కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# 'మంచిరెడ్డి గెలుపు కోసం ప్రచారం'



**తుర్కయంజాల్, విశాలభారతి:** ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో కారు గుర్తుకే ఓటేయాలని జోరుగా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ 10వ వార్డు ఇన్‌చార్జ్, మాజీ సర్పంచ్ చెవుల దశరథ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఇబ్రహీంపట్నంలో కిషన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. కేసీఆర్ సర్కార్ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు తెలియజెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు కొత్తకుర్మ కార్తీక్, 12వ వార్డ్ కౌన్సిలర్ కీర్తనావిజయానంద్ రెడ్డి, చెక్క బాలనర్సింహ, మేతరి అశోక్, చెక్క సుధాకర్, కొమ్మని దయానంద్, చెక్క రఘు, నల్లవెల్లి కార్తీక్, రఘు, నర్సింహ, జంగయ్య, వినోద్, ధర్మ కన్నా, తేజ, బబ్లు, శివగణేష్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే ప్రలోభాలకు గురిచేస్తున్నారు

- **అభివృద్ధి చేస్తే ప్రలోభాలు ఎందుకు.**
- **మంత్రి మల్లారెడ్డి కోడలు ప్రీతి రెడ్డిపై చర్యలు తీసుకోవాలి.**
- **కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు శ్రీలత భద్రు నాయక్**



**మేడిపల్లి,విశాలభారతి:** మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మల్లారెడ్డి ఓటమి భయంతోనే ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పీర్జాదీగూడ నగర అధ్యక్షురాలు శ్రీలత భద్రునాయక్ అన్నారు.సోమవారం నాడు పీర్జాదీగూడ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పీర్జాదీగూడ, బోడుప్పల్ కార్పొరేషన్ల పరిధిలో ఈ ఐదేండ్ల పాలనలో మల్లారెడ్డి చేసిన అభివృద్ధి ఎక్కడ లేదని కేవలం ఆస్తులు సంపాదించుకున్నారని నేడు ఓటమి భయంతోనే మంత్రి మల్లారెడ్డి కోడలు ప్రితి రెడ్డి ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తూ యుదేచ్ఛగా ప్రలోభాలకు గురి చేస్తున్నారని వాపోయారు.నిజంగా అభివృద్ధి చేస్తే నేడు ఓటర్లను ప్రలోభాలకు గురి చేయాల్సిన అవసరం ఎముందని ప్రశ్నించారు. ఆదివారం నాడు రాత్రి బుద్ధనగర్ లో స్థానిక కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి మేయర్, మల్లారెడ్డి కోడలు ప్రితి రెడ్డి లు ఇష్టానుసారంగా ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే విధంగా దవాత్ లు ఏర్పాటు చేయడం ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని వాపోయారు.జరిగిన సంఘటనపై మల్లారెడ్డి కోడలుపై చర్యలు తీసుకోకుండా పోలీసులు అత్యుత్సాహం చూపిస్తున్నారని పోలీసులు తక్షణమే కేసులు నమోదు చేసుకోవాలని డిమాండ్ చేశారు.

# అత్యవసర సేవల పరిధిలోని విభాగాలకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం



**మేడ్చల్, విశాలభారతి:** రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో అత్యవసర సేవల పరిధిలోకి వచ్చే వివిధ విభాగాలకు ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. అందులో భాగంగా 13 శాఖలకు సంబంధించి బ్యాలెట్ ఓట్లు వేసేందుకు ప్రత్యేకంగా అవకాశం ఉందని తెలిపారు. దీనికి సంబంధించి (1).ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ఇండియా, (2) ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, (3) భారతీయ రైల్వే, (4). ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, (5) దూరదర్శన్, (6) ఆల్ ఇండియా రేడియో, (7) విద్యుత్తు శాఖ, (8) ఆరోగ్యం , కుటుంబ సంక్షేమం, (9) రాష్ట్ర రవాణా సంస్థ, (10). ఆహారం, పౌర సరఫరాలు, (11). బీఎస్ఎన్ఎల్, (12). పోల్ డే కవరేజ్ కోసం ఈసీఐ (ఈసీఐ) ద్వారా అధికారం పొందిన మీడియా వ్యక్తులు, (13) అగ్నిమాపక సేవలు తదితర విభాగాలలో విధులలో నిమగ్నమై ఓటు హక్కును వినియోగించుకోలేని వారు మాత్రమే దరఖాస్తులను ఫారం 12 (డీ) లో తమ పూర్తి వివరాలతో సంబంధిత రిటర్నింగ్ అధికారులకు నవంబర్ 3వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ షెడ్యూల్ జారీ చేయబడుతుందని ఈ మేరకు నవంబర్ 7వ తేదీలోగా సమర్పించాలని ఆయన సూచించారు. దరఖాస్తు ఫారాలను రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారుల నుంచి పొందవచ్చని, ఎన్నికల సంఘం పోర్టల్ నుంచి కూడా డౌన్లోడ్ చేసుకోవచ్చని ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ వివరించారు. దరఖాస్తుల స్వీకరణ అనంతరం రిటర్నింగ్ అధికారులు అబ్సెంటీ లిస్టు (absentee list) లను తయారు చేస్తారని, దరఖాస్తులోని వివరాలను ఎలక్ట్రోరల్ రోల్లోని వివరాలతో సరిపోల్చిన అనంతరం అర్హత గల ఓటర్ల లిస్టులను తయారు చేసి వారికి పోస్టల్ బ్యాలెట్ పత్రాలను అందచేస్తారని పేర్కొన్నారు. అనంతరం వారు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోస్టల్ ఓటింగ్ సెంటర్ (పీవీసీ) లలో ఓటు వేయాల్సి ఉంటుందన్నారు. ఓటింగ్ కేంద్రాలు, సమయ వివరాలు దరఖాస్తులలోని మొబైల్ నెంబర్లకు, బూత్ లెవెల్ అధికారుల ద్వారా తెలియచేయడం జరుగుతుందని ఈ సదుపాయం కోసం దరఖాస్తు చేసుకున్న వారు పోలింగ్ బూత్లలో ఓటు అవకాశం ఉండదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ పోలింగ్ తేదీకి ముందు మూడు రోజులలో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియ నిర్వహించేందుకు ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఒక నోడల్ అధికారి, సహాయ రిటర్నింగ్ అధికారితో పాటు గెజిటెడ్ అధికారిని నియమిస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు.

# ముషీరాబాద్ లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

- **ముషీరాబాద్ లో కాంగ్రెస్ గెలుపు ఖాయం..**
- **కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్**
- **అంజన్ కుమార్ యాదవ్..**



**ముషీరాబాద్,విశాల భారతి:** బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ పాలనతో ప్రజలు విసిగిపోయి కాంగ్రెస్ వైపు చూస్తున్నారని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ముషీరాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్ అన్నారు. జరగబోయే ఎన్నికల్లో ముషీరాబాద్ లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ముషీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని రామ్ నగర్, బాగ్ లింగంపల్లి, లంబడి తండా, ఈడబ్ల్యూఎస్ క్వార్టర్స్లో తదితర ప్రాంతాల్లో అంజన్ కుమార్ పార్టీ నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేసినవి కొనసాగించారు తప్ప కొత్తగా ఒరగపెట్టిందేమీ లేదన్నారు. రాష్ట్ర ప్రజలందరూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ వైపు ఉన్నారని తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కల్పన యాదవ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# మంత్రి మల్లారెడ్డి డబ్బులు పంచుతున్నాడు



**శామీర్ పేట్, విశాలభారతి:** మేడ్చల్ నియోజకవర్గం అభ్యర్థి మల్లారెడ్డి భూకబ్జాలకు,అవినీతికి పరాకాష్టగా మారాడని బీజేవైఎం నేషనల్ అధికార ప్రతినిధి రవీందర్ గౌడ్ అన్నారు. సోమవారం అలియాబాద్ చౌరస్తాలోని సీఎంఆర్ కన్వెన్షన్ హాల్లో ఎన్నికల సందర్భంగా మల్లారెడ్డి డబ్బులు పంచుతున్నాడని ఆర్డీఓకు ఫిర్యాదు చేశారు. ఎలాంటి స్పందన రాకపోవడంతో కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ అధికారులు ఎన్నికల కోడ్ ని దృష్టిలో పెట్టుకొని అందరికీ న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. దేవరయాంజాల్ గ్రామంలోని దేవాదాయ ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తూ వాటిని స్థానిక ప్రజాప్రతినిధుల సపోర్ట్ తో యదేచ్ఛగా అమ్మకాలు జరుపుతున్నాడని అధికారులందరూ బిఆర్ఎస్ ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. మల్లారెడ్డి సొంతం బావమరిది దేవాదాయ శాఖకు సంబంధించిన స్థలంలో పెద్ద పెద్ద కన్వెన్షన్ హాల్ ఏర్పాటు చేసుకున్నారని పేర్కొన్నారు. మేడ్చల్ నియోజకవర్గ ప్రజలందరికీ మల్లారెడ్డి ఆగడాలు తెలియాలంటే దేవరయాంజాల్ భారీ షెడ్లు, మల్లారెడ్డి బామ్మర్ది కన్వెన్షనల్, చూస్తే మీరే అర్థం చేసుకోవచ్చని రవీందర్ గౌడ్ అన్నారు.